
# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 113 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శుక్రవారం 13 జూన్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 113 13-06-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-



కూటమి 'ఏడాది పాలనా'
వేడుకలు వాయిదా
3 లో..



# అహ్మదాబాద్‌లో..
# కూలిన విమానం

**విమాన ప్రమాదంలో 241 మంది ప్రయాణీకులు, 14 మంది మెడికోస్ దుర్మరణం**

## విమాన ప్రమాదం నుంచి బయటపడ్డ ఒకే ఒక్క వ్యక్తి!

నగరంలో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. 242 మంది ప్రయాణికులతో లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొంత సమయానికే కుప్పకూలిపోయింది. ఈ ఘోర ప్రమాదం జరిగిన వెంటనే పెద్ద ఎత్తున పేలుడు సంభవించి మంటలు చెలరేగాయి. అయితే తాజాగా ఈ విమాన ప్రమాదం నుంచి ఒకే ఒక్కరు బయటపడినట్లు అహ్మదాబాద్ సిపి తెలిపారు. 11ఎ నెంబర్ సీటులోని ప్రయాణికుడు ఈ ప్రమాదం నుంచి బయటపడినట్లు వెల్లడించారు. ప్రమాదం నుంచి బయటపడిన వ్యక్తికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే ప్రమాద మృతుల సంఖ్య గురించి ఇప్పుడే ఏమీ చెప్పలేమని అన్నారు. నివాస ప్రాంతంలో విమానం కూలినందు వల్ల మృతుల సంఖ్య ఎక్కువే ఉంటుందని పేర్కొన్నారు.




విమానాలు 2లో..

### విమాన ప్రమాదంలోని ముఖ్యమైన అంశాలు

- అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం
- మేఘానిలో కూలిన ఎయిర్‌ఇండియా విమానం
- బీజే మెడికల్ కాలేజీపై కూలిన AI 171 విమానం
- 14 మందికి పైగా మెడికోలు మృతి
- మధ్యాహ్నం 1:38 గంటలకు టేకాఫ్ అయిన విమానం
- టేకాఫ్ అయిన వెంటనే కూలిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్
- విమానంలో 12 మంది సిబ్బంది సహా 242 మంది ప్రయాణికులు
- విమానంలో ఇద్దరు పైలట్లు, 10 మంది సిబ్బంది
- విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ వాసులు
- విమానంలో ఒక కెనడియన్, ఏడుగురు పోర్చుగల్ వాసులు
- విమానంలో ఇద్దరు శిశువులు సహా 13 మంది చిన్నారులు
- అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న AI 171 విమానం
- ప్రమాదస్థలిలో కొనసాగుతున్న సహాయక చర్యలు
- సహాయకచర్యల్లో బీఎస్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది
- 90 మంది చొప్పున మూడు బృందాలుగా సహాయకచర్యలు
- విమానంలో మాజీ సీఎం విజయ్‌రూపానీ -కన్నుమూత
- అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ మూసివేత
- ఎయిరిండియా హెల్ప్‌లైన్ నెంబర్ 1800 5691 444
- అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో పలు భవనాలు ధ్వంసం

# ఢిల్లీలో ఠారెత్తిస్తున్న ఎండలు ..
## 45 డిగ్రీలకు చేరిన గరిష్ట ఉష్ణోగ్రత



న్యూఢిల్లీ జూన్ 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

దేశ రాజధాని ఢిల్లీలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. సాధారణంగా మే నెలలో నమోదవ్వాల్సిన ఉష్ణోగ్రతలు జూన్ మొదటి వారంలో నమోదవుతున్నాయి. గత కొన్ని రోజులుగా వేడి వాతావరణం, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. గురువారం కూడా నగరంలోని అనేక ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 43 డిగ్రీల సెల్సియస్‌ను దాటినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. ఉదయం 8.00 గంటలకే ఉష్ణోగ్రతలు మండిపోతున్నాయి. ఢిల్లీలోని అయన్ నగర్‌లో అత్యధికంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అయన్ నగర్ ప్రాంతంలో గరిష్టంగా 45 డిగ్రీలు కాగా, కనిష్ట ఉష్ణోగ్రత 30.5 డిగ్రీలుగా ఉంది. వరుసగా పాలం ప్రాంతంలో 44.5 (గరిష్టం), 30.2 (కనిష్టం), రిడ్జ్‌లో 43.6 (గరిష్టం) , 26.2 (కనిష్టం) , లోధి రోడ్‌లో 43.4 (గరిష్టం), 29.2 (కనిష్టం), మరియు సఫ్దర్‌గంజ్ ప్రాంతంలో 43.3 (గరిష్టం), ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఢిల్లీ సహా ఎన్‌సిఆర్ ప్రాంతాల్లో 45డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఈ వారం ప్రారంభంలో ఐఎండి హెచ్చరించిన సంగతి తెలిసిందే. వాయువ్య భారతదేశంలో మరో నాలుగు రోజుల పాటు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకావం ఉందని హెచ్చరించింది. అధిక వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఈ ప్రాంతంలో ఎల్లో అలర్ట్ జారీచేసినట్లు ఐఎండి అధికారి అఖిల్ శ్రీవాస్తవ తెలిపారు. జూన్ 14 తర్వాత క్రమంగా వేడిగాలుల నుండి ఉపశమనం లభించే

- తరువాయి 2లో..

## సుపరిపాలనలో..
# మొదటి అడుగు...
### నేటి నుంచి కీలక హామీ అమలు: సీఎం చంద్రబాబు

- 67.27 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకం అమలు
- ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామన్న సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వం కన్నా 24.65 లక్షల మంది విద్యార్థులకు అదనంగా లబ్ధి
- పథకం కోసం రూ.10,091 కోట్లు, పాఠశాలల అభివృద్ధికి రూ.1,346 కోట్లు కేటాయింపు





అమరావతి జూన్ 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా సుపరిపాలనలో తొలి అడుగు వేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేటి నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' పథకం ఇస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి గురువారంతో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ హామీని నెరవేరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీల్లో ఇది ఒక కీలకమైన పథకమని పేర్కొన్నారు.

**67 లక్షల మంది పిల్లలకు లబ్ధి**

'తల్లికి వందనం' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67.27 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం

- తరువాయి 2లో..

## ఏడాదిలో విధ్వంసం నుంచి వికాసం వైపు
# ప్రయాణం ప్రారంభమైంది: మంత్రి లోకేశ్

- మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉందన్న మంత్రి
- గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చామని వ్యాఖ్య
- దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నామన్న మంత్రి
- బాబు సూపర్ సిక్స్ లో 'తల్లికి వందనం' హామీ నిలబెట్టుకున్నామని వెల్లడి
- సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి అన్న లోకేశ్
- ప్రజల ఆశలు నెరవేర్చే బాధ్యత తమపై ఉందని వ్యాఖ్య
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై మంత్రి నారా లోకేశ్ విలేకరుల సమావేశం



అమరావతి జూన్ 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి పాలన ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ఉండవల్లి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... ప్రజలు, ప్రజాస్వామ్యం గెలిచి ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తిచేసుకుంటున్నాం. సుపరిపాలనలో తొలి అడుగు పడింది. విధ్వంస పాలన నుంచి ఏకంగా వికాసం వైపు మన ప్రభుత్వం ప్రయాణం ప్రారంభించింది. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. ఉద్యోగాల విషయంలో మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు ప్రజా ప్రభుత్వం భర్తీ చేస్తోంది. డీఎస్సీని ఎట్టిపరిస్థితుల్లో ఆపాలని ప్రతిపక్ష పార్టీ సుమారు 24 కేసులు వేసింది. ఈ రోజుతో 24వ కేసు కూడా సుప్రీంకోర్టులో డిస్మిస్ అయింది. అవన్నీ తట్టుకుని డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేస్తున్నాం.

**గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చాం**

గడచిన పదేళ్లలో రానిపెట్టుబడులు ఈ ఏడాది కాలంలో


- తరువాయి 2లో..

# ఏపి 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదల

అమరావతి జూన్ 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీలో పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు గురువారం సాయంత్రం విడుదలయ్యాయి. మొత్తంగా 1,23,477మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 76.14శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. బాలికల్లో 80.10శాతం, బాలురలో 73.55 శాతం ఉత్తీర్ణత నమోదైందని అన్నారు. విద్యార్థులు జూన్ 13 నుంచి 19వ తేదీ వరకు రీకౌంటింగ్/ రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. రీకౌంటింగ్‌కు ఒక్కో సబ్జెక్టుకు రూ.500, రీవెరిఫికేషన్‌కు రూ.1000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షలను మే 19 నుండి 28వ తేదీ వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే.





## ఛత్తీస్‌గఢ్‌లో
# మరో ఎన్‌కౌంటర్..
### ఇద్దరు మావోయిస్టులు మృతి

కుకనార్ : ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా కుకనార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో బుధవారం సాయంత్రం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మతి చెందగా.. పలువురు గాయపడ్డట్టు సమాచారం. ఘటన స్థలంలో భారీగా ఆయుధాలు, సామగ్రిని స్వాధీనం బలగాలు చేసుకున్నట్లు భద్రత బలగాలు తెలిపాయి. ఈ ఘటనపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

తెలుగురాష్ట్రం
దినపత్రిక

# సంపాదకీయం

## ఈ అశక్తతలు దేనికి చిహ్నం?

**అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నుంచి వరుసగా కనిపిస్తున్న అశక్తతలు దేనికి చిహ్నం? ఆయన జనవరి 20న పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఈ 140 రోజులలో ప్రకటించిన విధానాలను, తీసు కున్న చర్యలను, వాటి పర్యవసానాలను పరిశీలించినప్పుడు, వాటిలో దాదాపు అన్నింటా తన అశక్తతలే కనిపిస్తాయి. మరొక మాటలో వైఫల్యాలు.**

అయితే ఆ అశక్తతలు, వైఫల్యాలు వ్యక్తిగతంగా ట్రంప్‌కు పరిమితమైనవా, లేక అమెరికా మహా సామ్రాజ్యమే క్రమంగా బలహీనపడుతున్న స్థితికి సంకేతాలా అన్నది ఆలోచించవలసిన విషయం. ఒకవేళ ట్రంప్‌కు పరిమితమైన స్థితి అయితే ఇంకా మిగిలిన మూడున్నర సంవత్సరాల కాలంలో ఆయన అందుకు సవరణలు చేసుకోగల అవకాశం ఉంటుంది. అవి ఆ వ్యవస్థకే మౌలిక బలహీనతలు అయ్యే పక్షంలో సవరణలు తన కాలంలో సాధ్యపడకపోగా, ఆ తర్వాత రాగల అధ్యక్షులకు కూడా అతి పెద్ద పరీక్షలు ఎదురవుతాయి.

### తగిన భావజాలం ఏది?

విధానాలు, చర్యలలో అంతర్గతం, విదేశీయం అని రెండు ఉంటాయి. ఎప్పుడైనా విదేశాంగ విధానాలు అంతర్గత ప్రయోజనాల కోసమేనన్నది తెలిసిందే. ఆ విధంగా చూసినపుడు ట్రంప్ విధానాలకు ఆధారమైనవి 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' (మాగా), 'అమెరికా ఫస్ట్' నినాదాలు.

వీటిలో ప్రతిఫలించే ఆలోచన అమెరికా తన ఒకప్పటి గొప్పతనాన్ని కోల్పోయిందని! అందుకు బాధ్యత డెమోక్రాట్ల పరిపాలన అని! అమెరికా విధానాల వల్ల అమెరికన్ ధనిక వర్గాలు, ఇతర దేశాలు విపరీతంగా లాభపడుతుండగా సామాన్యులు నష్టపోతూ అమెరికా వెనుకబడుతున్నదనీబీ సామాన్యులు, అలాగే తమ దేశం బాగుపడే విధానాల వల్లనే తిరిగి 'అమెరికా ఫస్ట్' కాగల దన్నది ఆయన తర్కం.

ఇది యథాతథంగా సహేతుకమైన, ఆహ్వానించదగిన తర్కంగానే కనిపిస్తుంది. కానీ మొదటి నుంచి డెమోక్రాట్లతో పాటు రిపబ్లికన్లు కూడా అనుసరిస్తూ వచ్చిన పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద విధానాలను, వాటి ఆధారంగా నిర్మితమైన వ్యవస్థను రద్దు చేయటం కాకున్నా ఒక మేర సవరించాలన్నా మామూలు విషయం కాదు. రద్దు చేయాలన్నది ట్రంప్ ఆలోచన ఎంతమాత్రం కాదు.

అంతర్గతంగా, విదేశీయంగా కొన్ని మార్పులు చేయాలని మాత్రం అనుకున్నట్లు ఆయన మాటలు, చేతలు సూచించాయి. ఆ కొద్దిపాటి మార్పులకైనా తగిన ఫిలసాఫికల్ ఫ్రేమ్ వర్క్ ఉండాలి. కానీ ట్రంప్ ప్రధానంగా ఉద్వేగాల వ్యక్తి. ఉద్వేగతలకు లోతు ఉండదు, చంచలత ఉంటుంది.

అమెరికా మహా సామ్రాజ్యపు శక్తి ఆర్థికంగా, రాజకీయంగా బలహీనపడటం ఈ 21వ శతాబ్దపు ఆరంభం నుంచే నెమ్మదిగా మొదలై, 2008 నాటి ఆర్థిక సంక్షోభంతో వేగం అందుకున్నది. అమెరికా 'గ్రేట్‌నెస్' పోవటమని ట్రంప్ అన్నదానికి ఆరంభాలు అప్పటి దశాబ్దం నుంచే కనిపిస్తాయి. అమెరికా బలాలు నాలుగింటిలో ఆర్థికం, రాజకీయం రెండు గాక, సైనికం, శాస్త్ర %-% సాంకేతికం మరొక రెండు. ఈ చివరి రెండింటిలో అమెరికా శక్తి ఆర్థిక, రాజ కీయాలవలె తగ్గలేదు గానీ, ఆ రెండు రంగాలలో ఇతరుల నుంచి పోటీలు పెరగసాగాయి. అనగా అమెరికాకు అవి పరోక్ష బలహీనత లన్నమాట.

### దెబ్బకొట్టిన నిర్ణయాలు

ట్రంప్ తమ దేశాన్ని మళ్లీ 'గొప్పది' చేయదలచుకుంటే, ఈ నాలుగు బలహీనతలను ఆపటం ఏ విధంగాననే సమగ్రమైన ప్రణాళిక ఉండాలి. ఒకవేళ ఉన్నా కొన్ని మౌలికమైన ప్రశ్నలు ఎదుర వుతాయి. వాటిలో మొదటిది%-%చరిత్రలో ఏ సామ్రాజ్యాలూ శాశ్వతంగా నిలవనపుడు అమెరికా అందుకు భిన్నం కాగలదా అన్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు, పార్టీలకు, ప్రభుత్వాలకు స్వీయ ప్రయోజ నాల స్పృహలు పెరుగుతూ, ఎవరి దారులు వారు వెతుక్కుంటూ, వాటిలో కొన్ని గణనీయంగా అభివృద్ధి చెందుతూ, అమెరికా, యూరప్‌ల పట్ల గత విధేయతలు బలహీనపడుతూ, బహుళ ధ్రువ ప్రపంచం క్రమంగా ఆవిష్కారమవుతున్నపుడు, అమెరికాకు గానీ, అమెరికన్ కూటమికి గానీ ఒకప్పటి 'గొప్పతనం' తిరిగి ఎట్లా సాధ్యమన్నది మరొక ప్రశ్న. అంతెందుకు, ట్రంప్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో తాము అధికారానికి వచ్చిన కొత్తలోనే, 'ఏకధ్రువ ప్రపంచమన్నది గతించిన విషయ'మన్నారు.

ఈ విధమైన బలహీనతలు అర్థమవుతూ, అదే సమయంలో అమెరికాను కనీసం ఉన్న స్థాయిలో నిలబెట్టాలని, అట్లాగే అక్కడి సామాన్య ప్రజలకు మేలు చేసే విధంగా రూపొందించాలని కొత్త అధ్యక్షుడు భావించితే, అందులో ప్రశంసించదగినదే తప్ప కొట్టివేయ వలసింది ఉండదు. ఆ విధంగా ఆయన ఒక వాస్తవవాది అను కోవాలి. అందుకు తగిన ఆచరణ ఏమిటన్నది అసలు ప్రశ్న.

దిగుమతి సుంకాలను అన్ని దేశాలపై పెంచితే ఆదాయం భారీగా పెరిగి వాణిజ్య లోటు, ద్రవ్యలోటు, అప్పులు తగ్గుతాయనీ, ఆ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చుననీ భావించారు. అందుకు తోడుగా అనేక రూపాలలో వ్యయ నియంత్రణ చేయ బూనారు. ఉద్యోగాల కోత, విదేశీ సహాయాల ఆపివేత వంటివి అందులో ఉన్నాయి. వీటన్నింటిలో ముఖ్యమైన సుంకాల హెచ్చింపు వెంటనే గందరగోళంలో పడింది. ఉద్యోగాల కోత తీవ్రమైన వ్యతి రేకతను తెచ్చిపెట్టింది.

స్టాక్ మార్కెట్లు వరుసగా దెబ్బతినగా,బాండ్ల మార్కెట్ ఎదురుతిరిగి, డాలర్ విలువ పడిపోవటం మొదలైంది. అమెరికా ప్రజలకు, పరిశ్రమలకు అవసరమైన వాటిపై ఇతర దేశాలు ఎదురు సుంకాలు విధించటంతో ధరలు పెరగ సాగాయి. ఈ పరిణామాలతో జంకిన ప్రభుత్వం సుంకాల వాయిదాలు, తగ్గింపులు, చర్చల మార్గానికి మళ్లింది. ఇదే ఇప్పటికీ కొనసా గుతున్నది. ఉద్యోగాల కోత, అక్రమ వలసదారులను భయపెట్టి వేలకు వేలుగా పంపివేయటం వల్ల ఉత్పత్తి, సర్వీస్ రంగాలు దెబ్బ తినటం వెంటనే కనిపించింది. అది గ్రహించి యజమానులకు కొన్ని వెసులుబాట్లు ఇవ్వబూనినా ఉపయోగం లేకపోయింది.

### ఉక్రెయిన్ వైఫల్యం

ఆ విధంగా కొన్ని వారాలు గడిచేసరికి ఆ గందరగోళం స్వదేశంలో, విదేశాలలో కూడా అందరికీ అర్థమై ట్రంప్ పట్ల గౌరవం, భయం తగ్గాయి. పరిపాలనా వ్యవహరణలు అస్తవ్యస్తంగా మారటంతో సన్నిహిత సలహాదారులను తొలగించటం కూడా మొదలైంది. ఎలాన్ మస్క్ ఉదంతం తాజా ఉదాహరణ. రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ పేరు కొత్తగా వినవస్తున్నది. యూనివర్సిటీలు, విద్యా శాఖ, పరిశోధనా సంస్థలు, ఆరోగ్య రంగాలను వేధిస్తూ అమెరికాను తిరిగి గొప్పదిగా ఎట్లా చేయగలరన్నది ఎవరికీ అంతుబట్టడం లేదు.

ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపి వేసేందుకు నిజంగానే ప్రయత్నించినా అది ఆగకపోగా తీవ్రమవుతున్నది. దానితో ఆయన చేతులెత్తేశారు. గాజా పట్ల గందరగోళం. నెతన్యాహూ తనను ఏ విషయంలోనూ లెక్క చేయటం లేదు. ఉక్రెయిన్, యూరప్ తమ దారి తాము చూసు కుంటున్నాయి. ఇరాన్ లొంగి రావటం లేదు. సిరియా, లెబనాన్‌పై దాడుల నిలిపివేతకు నెతన్యాహూ అంగీకరించటం లేదు.

చైనాతో పాటు 'బ్రిక్స్' దేశాలు ట్రంప్ ఎంత భయపెట్టినా తమ కూటమిని మరింతగా విస్తరిస్తూ, డాలర్‌కు బదులు తమ స్థానిక కరెన్సీలలో చెల్లింపులను పెంచుతూనే ఉన్నాయి. మౌలిక స్థాయిలో, విస్తృత స్థాయిలో ఈ అమెరికన్ సామ్రాజ్యవాద బలహీనతలు ట్రంప్ ధోరణి వల్ల మరింత పెరుగుతున్నాయి. తన అశక్తతలు ఈ మౌలిక స్థితికి చిహ్నాలవుతున్నాయి.

### బాధ్యత లేకుండా వేలమందిని వెంటేసుకుని వెళ్లి పొదిలిలో

# హంగామా చేశారు: సీఎం చంద్రబాబు

- **కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం**
- **వైసీపీ కుట్రలతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని చూస్తోందని ఆరోపణ**
- **శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం**
- **అమరావతిపై వ్యాఖ్యలు, పొదిలి ఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం**
- **ఇప్పటివరకు తన మంచితనమే చూశారని, ఇకపై ఉపేక్షించబోనని తీవ్ర హెచ్చరిక**
- **పొగాకు రైతులకు క్వింటాకు రూ.12 వేలు ఇస్తున్నామని వెల్లడి**



ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం నాడు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా భద్రత, శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా చూస్తూ ఊరుకునేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందే కాకుండా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. "ఇప్పటివరకూ నా మంచితనం మాత్రమే చూశారు. ఇకపై ఉపేక్షించేది లేదు" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. "సమస్యలను అధిగమించడానికి మేము ప్రయత్నిస్తుంటే, రాక్షసుల మాదిరిగా రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని, శాంతిభద్రతల సమస్యలు సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని రకరకాల విన్యాసాలు చేస్తున్నారు" అని చంద్రబాబు అన్నారు. నేరాలు, ఘోరాలు చేసే వారికి కొందరు అండగా నిలుస్తున్నారని, అలాంటి వారికి ప్రజలు ఎందుకు మద్దతివ్వాలని ఆయన ప్రశ్నించారు. అమరావతిపై వైసీపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "దేవతల రాజధాని అమరావతిని వేశ్యల నగరమా? ఎంత అహంకారం ఉంటే ఇలాంటి మాటలు మాట్లాడతారు?" అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే పొదిలిలో గొడవలు సృష్టించారని, అక్కడ మహిళలపై రాళ్లదాడి చేశారని ఆరోపించారు. తెనాలిలో గంజాయి బ్యాచ్‌ను పరామర్శించడంపైనా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "బాధ్యత లేకుండా వేల మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారు. గూండాలను తీసుకెళ్లి మహిళలపై దాడి చేసి రౌడీయిజం చేస్తారా? ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకే పరిమితం చేసినా మీకు ఇంకా బుద్ధి రాలేదా?" అని జగన్ ను నిలదీశారు.పొగాకు రైతులకు తమ ప్రభుత్వం క్వింటాకు రూ. 12 వేల ధర కల్పిస్తోందని చంద్రబాబు తెలిపారు. అయితే, బాధ్యత లేకుండా వేలాది మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారని విమర్శించారు."శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోను. ప్రజల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. రౌడీయిజం చేసి పెత్తనం చెలాయించాలనుకుంటే అలాంటి ఆటలు సాగనివ్వను" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# అహ్మదాబాద్‌లో కూలిన విమానం

(మొదటి పేజీ నుంచి)

అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మొత్తం 230 ప్రయాణీకులు ) , 12 మంది సిబ్బంది, 14 మంది మెడికోస్ బి దుర్మరణం చెందారు.. విమాన ప్రమాదంలో అందులో ఉన్న ప్రయాణీకులెవ్వరూ బతికే అవకాశం లేదని అహ్మదాబాద్ నగర్ పోలీస్ కమిషనర్ ప్రకటించారు. అలాగే ఈ విమానంలో లండన్ వెళుతున్న గుజరాత్ మాజీ సిఎం విజయ రూపాని కూడా కన్నుమూశారు. కాగా విమానం స్థానిక బిజె వైద్య కళశాల హాస్టల్ పై కుప్ప కూలడంతో అక్కడ లంచ్ చేస్తున్న పలువురు గాయపడ్డారు.. వారిలో ఇప్పటి వరకు 14 మంది మెడికల్ విద్యార్థులు మరణించినట్లు అధికారికంగా ప్రకటించారు..

**మెడికల్ కాలేజీ హాస్టల్‌లోకి దూసుకెళ్ళిన విమానం**



అహ్మదాబాద్: అహ్మదాబాద్ నుండి లండన్‌కు బయలుదేరిన కొద్దిసేపటికే మంటలు చెలరేగిన ఎయిర్ ఇండియా విమానం మెడికల్ కాలేజీ విద్యార్థుల హాస్టల్ పైన కూలిపోయింది. అనేక మంది వైద్య విద్యార్థులు గాయపడ్డారు. విమానంలోని ఒక భాగం హాస్టల్ భవనం పైన పడి ఉన్నట్లు చిత్రాలు వెలువడ్డాయి. మేఘని నగర్‌లోని బిజె సర్కార్ మెడికల్ కాలేజీ హాస్టల్‌లోకి విమానం కూలిపోయింది. మరింత మంది చిక్కుకున్నారని రెస్క్యూ సిబ్బందిని ఉటంకిస్తూ మీడియా నివేదించింది. కొందరు వైద్య విద్యార్థులు మృతి చెందినట్లు మీడియాలో వస్తున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం పతనంతిట్టలోని పుల్లాడ్‌కు చెందిన రంజిత గోపకుమార్‌తో సహా 128 మంది మరణించారు. గురువారం మధ్యాహ్నం 1.38 గంటలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ విమానాశ్రయం నుండి బయలుదేరిన అహ్మదాబాద్-లండన్ ఎయిర్ ఇండియా విమానం కూలిపోయింది. 825 అడుగుల ఎత్తు నుండి విమానం కూలిపోయింది. ప్రమాదానికి కారణం స్పష్టంగా లేదు. విమానంలో 232 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది ఉన్నారు. విమానంలో 53 మంది విదేశీయులు ఉన్నారు. ప్రమాదంపై పౌర విమానయాన మంత్రిత్వ శాఖ దర్యాప్తు ప్రకటించింది.

**గుజరాత్ విమాన ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి**

"అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్రంగా కలచి వేసింది. ఇది హృదయ విదారకర ఘటన. మాటలు రావట్లేదు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో దేశం మొత్తం బాధితులకు తోడుగా ఉంటుంది": **రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము**

"అహ్మదాబాద్ విమాన ప్రమాదం విని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇది మాటలకందని విషాదం. ఈ విపత్కర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలను నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. సహాయక చర్యలపై మంత్రులు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుగుతున్నా": **ప్రధాని నరేంద్ర మోదీ**

ఇప్పటికే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఘటనస్థలికి వెళ్లారు. ప్రధాని మోదీ రామ్మోహన్ నాయుడుతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం చేయాలని.. ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్ర మంత్రిని ప్రధాని ఆదేశించారు.

**విమాన ప్రమాదంపై చంద్రబాబు , రేవంత్, పవన్ కల్యాణ్ విచారం ..**

అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి, ఆవేదనకు గురిచేసిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ దురదృష్టకర సంఘటన పట్ల వారు విచారం వ్యక్తం చేశారు. "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటన చాలా బాధాకరం" అని చంద్రబాబు వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న ప్రయాణికులు, విమాన సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో పాటు, ఈ ఘటన వల్ల ప్రభావితమైన స్థానిక నివాసితుల గురించి తాను ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. బాధిత ప్రయాణికులు, సిబ్బంది, వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. వారందరి కోసం తాము ప్రార్థనలు చేస్తున్నామని, ఈ కష్ట సమయంలో వారికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

**రేవంత్ రెడ్డి..** అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్? ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్? రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

**ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

అహ్మదాబాద్ లో చోటు చేసుకున్న విమాన ప్రమాదంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. "242 మందితో లండన్ బయలుదేరిన విమానం – టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడాన్ని ఊహించలేకున్నాము. వైద్య కళాశాల వసతి భవనాలపై ( కూలడంతో ఒక మహా విషాదంగా మిగిలింది. ఈ దుర్ఘటనలో మృతులకు దేశం బాసటగా ఉండాల్సిన సమయం ఇది" అని అయన అన్నారు.

# ఢిల్లీలో ఠారెత్తిస్తున్న ఎండలు ..

అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి సాధారణ వర్షాలు కురుస్తాయని, ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40నుండి 50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఐఎండి అంచనా వేసింది.

# సుపరిపాలనలో.. మొదటి అడుగు...

చేకూరుతుందని, ఇందుకోసం మొత్తం రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నిధుల్లో రూ.1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి వినియోగించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోని అమ్మఒడి పథకంతో పోల్చినప్పుడు, తమ ప్రభుత్వం అందిస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ప్రభుత్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకే అమ్మఒడి పథకం అందించింది. మా ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తోంది. అంటే, గత ప్రభుత్వం కంటే 24,65,199 మంది విద్యార్థులకు అదనంగా సాయం అందిస్తున్నాం. వారు రూ.5,540 కోట్లు ఇస్తే, మేం రూ.8,745 కోట్లను నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వారికంటే రూ.3,205 కోట్లు అదనంగా కేటాయిస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

**1వ తరగతి నుంచి ఇంటర్ వరకు..!**

ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులను కూడా ఈ పథకం కింద పరిగణనలోకి తీసుకున్నామని, పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే వారికి కూడా నిధులు జమచేస్తామని హామీ ఇచ్చారు. తల్లి లేని పిల్లలకు తండ్రి లేదా సంరక్షకుల ఖాతాల్లో, అనాథ పిల్లల విషయంలో జిల్లా కలెక్టర్ నిర్దేశించిన వారికి నగదు జమ చేస్తామని తెలిపారు. ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే 76 వేల మంది విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. పారదర్శకత కోసం లబ్ధిదారుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తామని, సాంకేతిక కారణాలతో ఎవరికైనా సమస్య తలెత్తితే ఈ నెల 26 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, 30న తుది జాబితా ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న వారిలో బలహీన వర్గాలకే పెద్దపీట వేశామని, జనాభా సమతుల్యతలో ఇది ఒక ముందడుగు అని సీఎం అభిప్రాయపడ్డారు. అభివృద్ధి, సంక్షేమం ఎన్డీఏ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని, సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి, దాన్ని అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని బాగుచేస్తామని, కష్టాలు వచ్చినప్పుడు వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఇతర సంక్షేమ పథకాల అమలుపైనా ఆయన ప్రస్తావించారు.

### ఏడాదిలో విధ్వంసం నుంచి వికాసం వైపు

# ప్రయాణం ప్రారంభమైంది: మంత్రి లోకేశ్

తీసుకురావడం జరిగింది. రూ. 9.5 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. ఇవన్నీ వివిధ దశల్లో ఉన్నాయి. డొమెస్టిక్ ఇన్వెస్ట్ మెంట్స్ లో ఏపీ భారతదేశంలోనే నెంబర్ వన్ గా ఉంది. 16శాతం పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. ఇందులో భాగంగా టీసీఎస్, ఎల్జీ, ఎన్టీపీసీ గ్రీన్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్, రిలయన్స్ రెన్యూ పవర్ లాంటి సంస్థలు ఈ రోజు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంది కనుకనే విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడుకోగలిగాం. రైల్వేజోన్ సాధించాం. అలాగే భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి.

**దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం**

ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం. వృద్ధులకు రూ.వెయ్యి పెంచి రూ.4వేలు అందిస్తున్నాం. వికలాంగులకు రూ.3వేలు పెంచి రూ.6వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి ప్రతినెలా రూ.15వేలు అందిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా 203 అన్నా క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం జరిగింది. ఆగష్టు 15 నుంచి ఉచిత బస్సు పథకం కూడా అమలుచేస్తున్నాం. దీపం పథకం ద్వారా ఇప్పటికే 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ప్రజా ప్రభుత్వం తెలుగింటి ఆడపడుచులకు అందించడం జరిగింది. గ్యాస్ పథకంలో సవరణలు తీసుకువచ్చి సదరు నగదును మహిళల బ్యాంక్ అకౌంట్లకే నేరుగా బదిలీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

**బాబు సూపర్ సిక్స్ లో తల్లికి వందనం హామీ నిలబెట్టుకున్నాం**

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం హామీ నిలబెట్టుకుంటున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలుచేస్తామని చెప్పాం. హామీ ఇచ్చిన విధంగా జీవో విడుదల చేయడం జరిగింది. ఈ రోజు నుంచి నగదు తల్లుల అకౌంట్లలో జమచేయడం జరుగుతుంది. రూ.13వేలు తల్లుల అకౌంట్లలో పడతాయి. రూ.2వేలు పాఠశాలల్లో మెయింటెన్స్ గ్రాంట్ కింద ఖర్చు చేయడం జరుగుతుంది. తల్లికి వందనం కింద దాదాపు 60శాతం కుటుంబాలు ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలు ఉన్నారు. వారికి ఇద్దరుంటే రూ.26వేలు, ముగ్గురుంటే రూ.39వేలు వస్తాయి. వారి అకౌంట్లలోనే నగదు జమచేయడం జరుగుతుంది. బాబు సూపర్ సిక్స్ లో మరొక హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవడం జరిగింది.

**సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి**

దేశంలో ఎవరూ చేయని విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజాప్రభుత్వం చేపట్టడం జరిగింది. సీఎం చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధి అనేది ఈ ప్రభుత్వానికి జోడెద్దుల బండి. మాకు చాలా క్లియర్ మాండేట్ ఇచ్చారు. ఓ వైపు ఉద్యోగాలు, ఉపాధి, అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా చేస్తూ.. ప్రజలు ఏ ఆశతో కూటమికి 94శాతం సీట్లు ఇచ్చి గెలిపించారో ఆ ఆశలు నెరవేర్చే బాధ్యత మాపై ఉంది" అని మంత్రి లోకేశ్ అన్నారు.

# విమాన ప్రమాదం.. మాటలకందని విషాదం

## రాష్ట్రపతి ముర్ము, మోదీ దిగ్భ్రాంతి

**అహ్మదాబాద్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అవసరమైన సహాయక చర్యలు అందించాలని కేంద్ర మంత్రులను ప్రధాని ఆదేశించారు.**



"అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి తీవ్రంగా కలత చెందాను. ఇది హృదయ విదారకర ఘటన. దీనిపై మాటలు రావట్లేదు. ఈ క్లిష్ట సమయంలో దేశం బాధితులకు తోడుగా నిలుస్తుంది" – రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

"అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఈ విషాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ హృదయ విదారక ఘటన మాటలకందని విషాదం. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. సహాయక చర్యలపై మంత్రులు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా" – ప్రధాని నరేంద్ర మోదీ

"విమాన ప్రమాదం వార్త వినగానే హృదయం ముక్కలైంది. బాధిత కుటుంబాల ఆవేదన వర్ణనాతీతం. ఈ క్లిష్ట సమయంలో ప్రతి క్షణం, ప్రతి క్షణం విలువైనదే. సహాయకచర్యలు వేగంగా జరగాలి. క్షేత్రస్థాయిలో ఎలాంటి సాయం చేయడానికైనా కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి" – కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

ప్రమాదంపై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు.

### హృదయవిదారకం: బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్

లండన్ గాట్విక్‌కు బయల్దేరిన విమానం ప్రమాదానికి గురైన ఘటనపై బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయని విచారం చెందారు. పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు.

విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు.

అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ–171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# విమాన ప్రమాదంలో చాలా మంది మరణించారు

### విదేశాంగ శాఖ ప్రకటన

**అహ్మదాబాద్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనపై కేంద్ర విదేశాంగ శాఖ ప్రకటన చేసింది. ఈ ప్రమాదంలో చాలా మంది మరణించినట్లు వెల్లడించింది.**



"అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఘటన మాటలకందని పెను విషాదం. ఇప్పటివరకు ఉన్న అప్‌డేట్ ప్రకారం ఇందులో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. మృతుల్లో ఎక్కువ మంది విదేశీయులు ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి" అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. ఘటనకు సంబంధించిన అప్‌డేట్స్‌ను సంబంధిత శాఖకు ఎప్పటికప్పుడు పంచుకుంటాయని పేర్కొన్నారు. ప్రాణ నష్టంపై ఇప్పుడు కచ్చితమైన అంచనాకు రాలేమని, పూర్తి వివరాలకు మరికొంత సమయం పడుతుందని ఆయన తెలిపారు.

అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ–171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# విమానంలో గుజరాత్ మాజీ సీఎం

**అహ్మదాబాద్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నట్టు సమాచారం.**





ఈ విమానంలో ఆయన పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్‌గా మారింది. అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నం 12.10 గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధరించే ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్ రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్ చేసుకున్నట్లు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే, ఆయన పరిస్థితి ఎలా ఉన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు.

భాజపాకు చెందిన విజయ్ రామ్‌నిక్‌లాల్‌భాయ్ రూపానీ 2016 నుంచి 2021 వరకు రెండు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా.. చిన్న కుమారుడు పూజిత్ ఓ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు.

అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ–171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

### రష్యా డ్రోన్లు నేలకూల్చితే నెలకు

## రూ.2 లక్షలు.. ఉక్రెయిన్ బంపర్ ఆఫర్



**రష్యా :** ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్‌లతో భీకర దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడులను అడ్డుకునేందుకు ఉక్రెయిన్ ప్రభుత్వం ఒక కొత్త స్వచ్ఛంద కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మాస్కో నుంచి వస్తున్న డ్రోన్‌లను కూల్చడానికి సైన్యం ప్రమేయం లేకుండా వాలంటీర్లను ఉపయోగించుకునేలా ప్రణాళికలు చేసింది. ఇందుకుగాను వారికి కొంత నగదును అందించేందుకు సిద్ధమయ్యారు. ఈ వివరాలను అక్కడి మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. రష్యా నుంచి దూసుకొచ్చే డ్రోన్‌లను అడ్డుకునే పౌరులకు నెలకు రూ. 2.2 లక్షలను అందిస్తామని ఉక్రెయిన్ ప్రకటించింది. రక్షణ మంత్రిత్వశాఖ ప్రతిపాదించిన ఈ కార్యక్రమానికి మంత్రివర్గ ఆమోదం కూడా లభించింది. ప్రభుత్వ ప్రతినిధి తారస్ మెల్నిచుక్ ఈ విషయాన్ని ప్రకటించారు. స్థానిక బడ్జెట్ నుంచి ఈ చెల్లింపులు జరుగుతాయని, మార్షల్ లా ఉండే రెండేళ్ల వరకు ఈ పథకం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ డ్రోన్ రక్షణ కార్యక్రమానికి సంబంధించి శిక్షణ పొందిన వాలంటీర్లను, డ్రోన్ ఆపరేటింగ్ నైపుణ్యాలు కలిగిన పారామిలిటరీ సభ్యులను నియమించనుంది. వారు మానవరహిత విమానాలు, ఆయుధాలు వంటి వాటిని ఉపయోగించి శత్రుదేశం నుంచి వస్తున్న డ్రోన్‌లను గుర్తించి, నేలకూల్చాల్సి ఉంటుంది. దీనివల్ల రష్యా నుంచి వచ్చే ముప్పును సమర్థమంతంగా ఎదుర్కోగలమని ఉక్రెయిన్ ప్రభుత్వం భావిస్తుంది. రష్యా– ఉక్రెయిన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధంలో డ్రోన్ వ్యూహాలు కీలకంగా మారాయి. నిఘా, వైమానిక రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేసేందుకు వీటిని ఉపయోగిస్తున్నారు. ఉక్రెయిన్ విద్యుత్ వ్యవస్థలను, అక్కడి ప్రజల మౌలిక సదుపాయాలకు ఆటంకం కలిగించేందుకు ఇరాన్‌కు చెందిన షహీద్ డ్రోన్లను రష్యా పెద్ద మొత్తంలో మోహరించినట్లు తెలుస్తోంది. కాగా.. ఉక్రెయిన్ కూడా తన డ్రోన్ వ్యవస్థను భారీగా విస్తరిస్తుంది. ఇటీవల 'స్పైడర్ వెబ్' పేరుతో రష్యాపై కీవ్ భారీస్థాయిలో దాడులు చేసిన సంగతి తెలిసిందే.

# కూటమి 'ఏడాది పాలనా' వేడుకలు వాయిదా



**అమరావతి: అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఈరోజు సాయంత్రం తలపెట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.**

రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి గురువారం నాటికి ఏడాది పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలన స్వర్ణాంధ్రప్రదేశ్' పేరుతో రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం ఉత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. గుంటూరు జిల్లా అమరావతిలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం ఏం సాధించింది, రాబోయే నాలుగేళ్లలో ఎలాంటి లక్ష్యాలు సాధించాలనుకుంటోంది, ఏ విజన్‌తో అడుగులు ముందుకు వేయనుందన్న అంశాలు ప్రజలకు వివరించేలా ఈ కార్యక్రమం రూపొందించారు. సుపరిపాలన, సమ్మిళిత వృద్ధికి పునరంకితం అయ్యేలా ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు.

రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, స్వర్ణాంధ్ర విజన్ కార్యాచరణ ప్రణాళిక జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి సభ్యులు, సచివాలయంలోని కీలక అధికారులను ఆహ్వానించారు. ఇవాళ మధ్యాహ్నం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర విమన ప్రమాదం జరగడంతో ఈ కార్యక్రమం వాయిదా పడింది.

### భారత్‌లో విమాన ప్రమాదం..

# ప్రపంచ దేశాధినేతల సంతాపం



**గుజరాత్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న ఘోర విమాన ప్రమాదం పెను విషాదం నింపింది. 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్న ఈ విమానం ప్రమాదానికి గురి కావడంపై ప్రపంచ దేశాలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ 'ఎక్స్' వేదికగా బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు.**

భారత్‌లో జరిగిన విమానం ప్రమాదం బాధాకరం. ఈ ప్రమాదంలో యూకే, కెనడా, పోర్చుగల్ ఇలా ఇతర దేశ ప్రయాణికులు కూడా ఉన్నారు. వీరంతా ప్రమాదానికి గురి అయినందుకు చింతిస్తున్నాను. వీలైనంత ఎక్కువ మంది ప్రాణాలతో బయటపడాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. – జెలెన్‌స్కీ

అహ్మదాబాద్ సమీపంలో ఎయిరిండియా విమానానికి జరిగిన ప్రమాదంపై విచారం వ్యక్తం చేస్తున్నాము. – మాల్దీవులు అధ్యక్షుడు ముయిజ్జు

గుజరాత్‌లోని అహ్మదాబాద్ సమీపంలో జరిగిన విమాన ప్రమాదం ఘటన హృదయవిదారకం. ఈ బాధిత కుటుంబాలు కోలుకోవాలని ఆశిస్తున్నా. – యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా

భారత్‌లో జరిగిన విమాన ప్రమాదం మమ్మల్ని ఎంతో బాధించింది. బాధితులు త్వరగా కోలుకోవాలి. – భారత్‌లోని కెనడా హైకమిషన్




డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

శుక్రవారం 13 జూన్ 2025

# ఘనంగా 'కూటమి' ఏడాది పాలన వేడుకలు

## గడియార స్తంభం సెంటర్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు




















**ఉప్పలగుప్తం, జూన్ 11 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక గడియార స్తంభం సెంటర్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిన గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబురాజు,రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కదలి వెంకటేశ్వరరావు, రాష్ట్ర వాణిజ్య విభాగం కర్రి రామస్వామి, రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మిప్రభాకర్, మాజీ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి, అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులుఅరిగేలా నానాజీ, మాజీ బొర్రా ఈశ్వరరావు, దేవరపల్లి వీరేష్ కుమార్, మాజీ అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు మల్లుల పొల్లయ్య, మాకిరెడ్డి పూర్ణిమ, నల్లా స్వామి, వేగిరాజు వెంకటరాజు, వలవల శివరావు, గెల్లా మీనాకుమారి, బోనం సత్తిబాబు, నల్లా చిట్టి, పిచ్చుక శ్యామ్, రాజులపూడి భీముడు, యాళ్ళ భాస్కరరావు, నడింపల్లి ఉదయబాబు, బండారు వెంకన్నబాబు, దంగేటి శ్రీను, మాడ మాధవి, యనమదల సత్యవతి, పచ్చిమలా ఏడుకొండలు, గుమ్మళ్ళ చిన్న, దేవరపల్లి శాంతికుమార్, పెయ్యల దుర్గారావు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు









## పోలవరంలో కూటమి ప్రభుత్వ వార్షికోత్సవం వేడుకలు





**పోలవరం, జూన్ 12 (తెలుగు రాష్ట్రం విలేకరి):**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా పోలవరం ఏటిగట్టు సెంటర్లో గురువారం కూటమి నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ట్రైకర్ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసిందని, సుపరిపాలన కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కూటమి ప్రభుత్వంఏర్పడి సంవత్సరం పూర్తైన సందర్భంగా పోలవరం మండలంలో టీడీపీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు చేశారు. నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్, రాష్ట్ర ట్రైకర్చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ను పెంచి ప్రతి నెలా మొదటి తేదీలోనే ఇంటి వద్దకే అందించడమేగాక, మహిళలకు దీపం పథకంలో 3ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించారని తెలిపారు.

## మంచినీటి ట్యాంకులకు శంకుస్థాపన చేస్తున్న ఏపి ట్రైకార్ చైర్మన్ శ్రీనివాసులు



**పోలవరం, జూన్ 12(తెలుగు రాష్ట్రం విలేకరి):**

ప్రజల మంచినీటి అవసరాలకు జలజీవన్ పథకం ఒక జలయజ్ఞమని ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. పోలవరం మండలంలో పలు చోట్ల జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంచినీటి ట్యాంకుల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భం గా బొరగం మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడాది వ్యవధిలోపే కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చిందని జలజీవన్ మిషన్ ద్వారా నేడు మండలంలో ప్రతి చోటా మంచినీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టడం గొప్ప విషయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సేవాతత్పరతకు సుపరిపాలనకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలవరం మండలంలో వింజరం పంచాయతీలో వింజరం, బోడిగూడెం, బండార్లగూడెం, గుంజవరం గ్రామాలలో, ప్రగడపల్లి పంచాయతీలో ప్రగడపల్లి గ్రామంలో సుమారు 30 లక్షల రూపాయల నిధులతో 30 వేల లీటర్ల సామర్థ్యం గలిగిన మంచినీటి ట్యాంకులు, జిల్లేల్లగూడెం పంచాయతీ మనుగోపల, నాగంపాలెం, పేద్రాల, రెడ్డి కుంకాల, సరిపల్లికుంట, ఎల్లండీపేట, గ్రామాలలో 16.50 లక్షల నిధులతో 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు మంచినీటి ట్యాంకులు, 29 నుండి 39 లక్షల నిధులతో 30,40 వేల సామర్థ్యం కలిగిన నాలుగు మంచినీటి ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొడ్డు కృష్ణ, గునపర్తి చిన్ని, నునకాని రాంబాబు, పోతుల శ్రీను, సర్పంచ్ కొక్కెర వెంకటలక్ష్మి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎఇ గంగరాజు, పంచాయతీ కార్యదర్శి వై. కొండలరావు, పాదం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## జేఈఈ అడ్వాన్స్ లో ఆల్ ఇండియా 153వ ర్యాంకు సాధించిన సుకుమార్



**అమలాపురం, జూన్ 12(తెలుగు రాష్ట్రం విలేఖరి):**

అమలాపురం పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన పరమట సుకుమార్ జేఈఈ అడ్వాన్స్ లో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 153వ ర్యాంకు సాధించి అమలాపురం కీర్తి ప్రతిష్టలను మరింత పెంపొందించాడు.ఇతను తండ్రి ఒక వ్యవసాయ కూలీ, తల్లి గృహిణి. వీరిద్దరూ పెద్ద చదువులు చదువుకోకపోయినా కొడుకు ఉన్నతకి అహర్నిశలు శ్రమించి ఈ స్థాయికి తీసుకొచ్చారు. తండ్రి పరమట ప్రసాదరావు, తల్లి పరమట లీలా కుమారి వీరిద్దరి ద్వితీయ కుమారుడు సుకుమార్. ఇతను పదవ తరగతి వరకు గవర్నమెంట్ బాయ్స్ హైస్కూల్ అమలాపురంలో చదివి ఇంటర్మీడియట్ శశి వేలువెన్ను కాలేజీలో చదివి ఇంతటి ఘనత సాధించటం విశేషం. సుకుమారుని ది అమలాపురం డిగ్రీ మరియు జూనియర్ కళాశాల డైరెక్టర్ ఎం. కిరణ్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయ్ నంది వరహాల బాబు, ఏపీ ట్రాన్స్కో డిపార్ట్మెంట్ ఎంప్లాయ్ నంది సంపత్ రావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకి పేదరికం అడ్డు కాదని, రాబోయే కాలంలో ప్రతిష్టాత్మక ఐఐటిలో మంచి సీటు సంపాదించి జీవితంలో మంచి ఉద్యోగంలో స్థిరపడాలని తెలుగు లెక్చరర్ నంది శ్రీనివాసు బాబు ఆకాంక్షించారు.

# జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ సభలు

**రాజమహేంద్రవరం, జూన్ 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**




జూలై 7వ తేదీన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవం, ఎమ్మార్పీఎస్ 31వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు జరుగుతాయని తూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జి బయ్యరపు రాజేశ్వరరావు మాదిగ పేర్కొన్నారు. గురువారం రాజమండ్రి ప్రెస్ క్లబ్లో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి వైరాల అప్పారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల దీర్ఘకాలంగా ఎస్సీ రిజర్వేషన్ కొరకు పోరాటం జరిగిందని ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పోరాటంతో పాటు సమాజంలో ఉన్న వివిధ సమస్యలు ఆరోగ్యశ్రీ వృద్ధుల వికలాంగుల పెన్షన్ రేషన్ బియ్యం కోటా పెంపు దళితుల హత్యలు అత్యాచారాల మీద పోరాటం చేయడం జరిగిందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ఈ దేశంలో ఉన్న సామాజిక ఆర్థిక అసమానతల మీద పోరాటం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనికి ఎంఆర్పిఎస్ నాకేస్తున్నాం ప్రధాన పాత్ర పోషిస్తుందని వివరించారు. దీనిలో భాగంగా జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ సభలు ఉభయ రాష్ట్రాలలో గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ స్తూపాలు ఏర్పాటు చేసి జండా ఆవిష్కరణలు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా నెల రోజులు కార్యచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి ( వి.హెచ్.పి.ఎస్) ఆధ్వర్యంలో జూన్ 19వ తేదీన హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ఘనంగా సన్మానం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సన్మాన సభకు పెద్ద ఎత్తున వికలాంగులు, ఎమ్మార్పీఎస్ ,ఎంఈఎస్, ఎమ్మార్పీఎస్ విద్యార్థి సంఘాల నాయకులు మహిళలు ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులు తోలేటి రాంప్రసాద్, ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు గేద్దం వినోద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు యందం గోవింద రాజులు మాదిగ, ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి గాంధీ, మాదిగ,వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు భీమడోలు కిరణ్ కుమార్,ఎమ్మార్పీఎస్ నాయకులు వైరాల రమేష్ మాదిగ, వెంకన్న మాదిగ, పెదపూడి ఎల్లారావు మాదిగ, గడ్డం వెంకటేశ్వరరావు మాదిగ, పోసుపో నాని మాదిగ, కొమ్ముకూరి వీరబాబు మాదిగ, ఉప్పాడ అప్పారావు మాదిగ, రామారావు, వెంకటేశ్వరరావు మాదిగ, గాలింకి రాము మాదిగ, రాచర్ల సుధాకర్ మాదిగ, టీ.వీ రాజు మాదిగ, విహెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఎమ్మెస్ పి నాయకులు కత్తి సోమరాజు, స్వర్ణలత, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి యాత్రకు ఏడాది

## - ఏడాదిలో అద్భుతమైన పురోగతి సాధించాం- రూ.200 కోట్లతో రాజమండ్రిలో అభివృద్ధి పనులు చేపట్టాం - ఏడాది ప్రగతి వివరించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, జూన్12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**



రాజమండ్రి నగరంలో ఏడాదిలో రూ.250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది సుపరిపాలన పూర్యయిన సందర్భంగా గురువారం మంజీరా ఫంక్షన్ హాలులో కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు, నగర ప్రముఖులు, వ్యాపారులు, మీడియాతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాదిలో తన అభివృద్ధి యాత్రను ప్రస్తావించారు. నగరాన్ని పర్యాటక, స్పోర్ట్స్, కల్చరల్, ఐటి హబ్ గా తీర్చిదిద్దడానికి చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. ప్రజలు తనను సుమారు 73 వేలకు పైగాభారీ ఓట్ల మెజారిటీతో గెలిపించినందుకు వారికి ఉపయోగపడే అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఆయన చెప్పారు. మహిళల రక్షణకు మీ భద్రత మా బాధ్యత కార్యక్రమం చేపట్టామని, బ్లేడ్ బ్యాచ్ గంజాయి బ్యాచ్ లను అణచివేశామని, సారా విక్రయాలపై ఉక్కుపాదం మోపామని, చీకటిలో అల్లరి మూకల ఆగడాలు అరికట్టేందుకు రూ.98 లక్షలతో వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తున్నామని ఆయన చెప్పారు. మహిళల స్వయం ఉపాధికి 20 మంది మహిళలకు రాపిడో బైక్ లో కోసం వడ్డీ లేని రుణాలు మంజూరు చేయించామని,500 మందికి కుట్టు శిక్షణ కార్యక్రమం ఇచ్చి మిషన్లు అందచేస్తామని ఆయన తెలిపారు. ఆరోగ్య రాజమండ్రిలో భాగంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూస్తున్నామని, 30 పార్కులను సుందరీకరణ చేసేందుకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిని ప్రక్షాళన చేసేందుకు చర్యలు చేపట్టామని, అవినీతి అరికట్టేందుకు కూటమి నాయకులతో కలిసి కృషి చేశామని ఇప్పుడు రోజు 1500 మంది ఓపీ సేవలు పొందుతున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. దాతల సహకారంతో, పేపరు మిల్లు సీఎస్ఆర్ ఫండ్స్ తో ఆధునిక పరికరాలు అందించామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 128 మందికి రూ.కోటి 75 లక్షలు అందించామని, త్వరలో 70 మందికి రూ. కోటి 30 లక్షలు ఇప్పిస్తామని ఆయన అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉచితంగా ఇప్పిస్తున్నామని, డీఎస్సీ అభ్యర్థులకు మాక్ టెస్టులు నిర్వహించామని, తన స్ఫూర్తితో కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, కొంతమంది ఎమ్మెల్యేలు వారి ప్రాంతంలో డీఎస్సీ అభ్యర్థులకు మాక్ టెస్టులు ఉచితంగా ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారునగరంలోని కోటిలింగాల పేట ముంపు సమస్య పరిష్కారానికి పేపరుమిల్లు సీఎస్ఆర్ నిధులతో చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. బీసీ వసతి గృహాల్లో మరుగుదొడ్లు మరమ్మతులు చేయించామని, 45వ వార్డులో కమ్యూనిటీ హాలు బాగు చేయిస్తున్నామని, సుమారు రూ. 3.80 కోట్ల సీఎస్సార్ నిధులు ఇంతవరు తీసుకు వచ్చి పనులు చేపడుతున్నామని ఆయన వివరించారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. నగరంలో 1000 చెట్లు నాటేందుకు చర్యలు చేపట్టామని, ఓఎన్జీసీ నుంచి రూ.15 లక్షలు సాధించగలిగానని వాటితో మరో కుట్టు శిక్షణ సెంటర్ ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. కూటమిలోని టీడీపీ, జనసేన బీజేపీ నాయకులు సహకారంతో ఇవన్నీ పారదర్శకంగా చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. రివర్ ఫ్రంట్ పనులు ప్రారంభించామని, త్వరలో మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి సహకారంతో అఖండ గోదావరి ప్రాజెక్టు ప్రారంభం అవుతుందని ఆయన చెప్పారు. రాజమండ్రి ప్రజలకు తమ కుటుంబం రుణపడి ఉంటుందని, తమ ఇంట్లో మేయరు, ఎమ్మెల్సీ, ఇద్దరు ఎమ్మెల్యేలు అయ్యేందుకు ఆశీస్సులు అందచేశారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాలువల పూడిక తీయిస్తున్నామని, దీనివల్ల వర్షం కురిసిన సమయంలో గంటలోపే రోడ్లమీద నీరు లాగేస్తోందని ఆయన అన్నారు. తప్పుచేస్తేసొంతపార్టీ వారిని కూడా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, వర్రే శ్రీనివాస్, రెడ్డి మానేశ్వరరావు, బుడ్డిగ రాధా, వై శ్రీను, కురగంటి సతీష్, అడబాల రామకృష్ణ, బూరా రామచంద్రయ్య, జామి సత్యనారాయణ, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాలన పరిపక్వతతో ప్రగతికి ఊపు.

**-రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తోంది. -బండారు సత్యానందరావు.**







**రావులపాలెం, జూన్ 12(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

"ఏడాది పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించింది. బలమైన ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాల పెంపు, సామాజిక సంక్షేమ పథకాల అమలుతో అభివృద్ధికి బాటలు వేసాం," అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.బుధవారం ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో రావులపాలెంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ... "2023%-%24 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర స్థూల ఆర్థిక ఉత్పత్తి రూ.15.40 లక్షల కోట్లుగా నమోదైంది. ఇది ఆర్థిక స్థిరత్వానికి నిదర్శనం" అని చెప్పారు.150 కోట్ల అభివృద్ధి పనులు"కొత్తపేట నియోజకవర్గంలో ఏడాది కాలంలో రూ.150 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టాం. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైన్లు ఆధునీకరణ, గుంతల రోడ్లను మరమ్మతు చేయించడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పలువురు రోగులకు వైద్య సహాయం అందించాం. యువతకు ఉపాధి కల్పించేందుకు జాబ్ మేళాలు నిర్వహించాం. ఉచిత ఇసుక విధానం వల్ల నిర్మాణ రంగం ఊపందుకుంది. నియోజకవర్గంలో శాంతియుత వాతావరణం నెలకొంది," అని వివరించారు.పర్యాటకానికి పునాదులుపర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంపై దృష్టిసారించామని, ఆత్రేయపురంలో పడవల పోటీలు, దేవాలయాల అభివృద్ధి, లొల్ల లాకుల ఆధునీకరణ చేపట్టినట్లు చెప్పారు.పాలకుల ప్రశంసలుఈ సందర్భంగా జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం కలిసికట్టుగా పనిచేయడం వల్ల రాష్ట్రం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది" అన్నారు. బీజేపీ ఇంచార్జ్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ మాట్లాడుతూ, కేంద్రం%-%రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తోందన్నారు.కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కేవీ సత్యనారాయణ రెడ్డి, ఈదల సత్తిబాబు, కొప్పిశెట్టి ప్రసాద్, కూసంపూడి రామకృష్ణం రాజు, గనిశెట్టి వీరేష్, తోట స్వామి, సూరపురెడ్డి సత్య, కంఠంశెట్టి చంటి, గుత్తుల పట్టాభిరామారావు తదితరులు పాల్గొన్నారు

# జనరంజక పాలన అందిస్తున్న సిఎం చంద్రబాబు

## -రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ విజయోత్సవ సంబరాలు



**రాజమహేంద్రవరం, జూన్ 12(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జనరంజక పాలన అందిస్తున్నారని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు పేర్కొన్నారు. గురువారం రాజమహేంద్రవరం 3వ వార్డు, రచ్చ బండ వద్ద టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వ ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్స్ ను వార్డు ప్రజలకు పంపిణీ చేశారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారులకు వచ్చి మొదటి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న మహిళలకు కూడా స్వీట్లు పంపించడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం 10 లక్షల కోట్లు పైగా అప్పుతో రాష్ట్రాన్ని దివాళా తీయిస్తే ఆపద్బాంధవుడులా వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకు వెళుతూ అద్భుతంగా జనరంజక పాలన అందిస్తూన్నారని అన్నారు. ఇంత అప్పుల్లోంచి ఒక పక్కన సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళతోటి ఎప్పుడు జరగని విధంగా అభివృద్ధి జరిగిందని అన్నారు. అలాగే అమరావతి అభివృద్ధికి రూ 1500 కోట్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు,మరో పక్క రాజధాని అమరావతి అభివృద్ధి, అలాగే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా ఆపడం, అలాగే రైల్వే జోను ఏర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఏది కూడా అపకుండా రాష్ట్రానికి ఏం కావాలో అన్ని ఆలోచించి ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కొనియాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి సంవత్సరం పూర్తయినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈరోజు అందరికీ ప్రతి ఇంట్లో పండగ అని అన్నారు. ఎందుకంటే సంవత్సరం పూర్తయిందని తెలుగుదేశం కార్యకర్తలకే కాకుండా ఎన్ డి ఏ కూటమి లో ఉన్నవాళ్లకే కాకుండా ప్రతి మహిళకు కూడా ఈరోజు పండగ అని అన్నారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఒకరు ఉంటే ఒకరికి, ఇంట్లో ముగ్గురు ఉంటే ముగ్గురికి వేయడం కాదు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది కి వేస్తారని వివరించారు. ఈరోజు సాయంత్రానికి తల్లికి వందనం అందరు కూడా జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మాకు నిజంగా పండుగలాగా ఉందని అన్నారు. ఎందుకంటే చాలామంది చిన్న మధ్య తరగతి ప్రజలు చాలా కష్టపడుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో అన్ని కష్టాలు ఎదుర్కొని అధికారంలో లేనప్పుడు, తిరిగి అధికారం తీసుకొచ్చి వరకు నిద్రాహారాలు లేకుండా ప్రజల కోసం కష్టపడ్డారని కొని ఆడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కనీసం రోడ్డు ఎక్కకుండా చేస్తానని జగన్మోహన్ రెడ్డి అన్నారని అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో మొత్తం పాదయాత్ర పూర్తి చేస్తానని చెప్పి, విజయనగరంలో భారీ స్థాయిలో సభ నిర్వహించారని అన్నారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి తీసుకువచ్చే వరకు ఆయన పాదయాత్ర నిజంగా చాలా అద్భుతం జరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీలో అధికారంలోకి రావడానికి ముఖ్య కారణమని అన్నారు. తెలుగుదేశం పార్టీ గత 14 సంవత్సరాల అధికారులు ఉండడం వేరు ఈ 5 సంవత్సరాలు ఉండడం వేరని అన్నారు. లోకేష్ చాలా గొప్పగా ఆలోచిస్తారని అన్నారు. కార్యకర్తలకు న్యాయం చేయడమే ధ్యేయంగా మా లోకేష్ నడుస్తున్నారని అన్నారు .ముఖ్యంగా కార్యకర్త స్థాయి నుంచి నన్ను కార్పొరేషన్ చైర్మన్ గా ఇచ్చిన నారా లోకేష్ కి, చంద్రబాబు నాయుడు కి ఎప్పుడు కృతజ్ఞతలు తెలుపుతూ రుణపడి ఉంటానని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం జరగకుండా జగన్మోహన్ రెడ్డి మోసం చేశాడని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి ఉండాలి కచ్చితంగా రేపు రాబోయే రోజుల్లో ఇంకా అద్భుతాలు చేసే విధంగా నారా లోకేష్ నిర్ణయాలు ఉంటాయని అన్నారు. ఆయన కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీసీలు అందర్నీ , గీత కార్మికులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయోత్సవ సంబరాలలో 3వ వార్డ్ టిడిపి నాయకులు అహ్మద్ ఉన్నిసా, బద్రి, నాగమణి, శ్రీదేవి, సాయి, లక్ష్మి , సరోజిని, ప్రసాద్, నాని, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా కూటమి ప్రభుత్వం విజయోత్సవ ర్యాలీ



**జగ్గయ్యపేట, జూన్ 12 (తెలుగురాష్ట్రం విలేకరి):** కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు ఏడాది అయిన సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి పెట్టిన కేడీసీసీ బ్యాంకు చైర్మన్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు. సరిగ్గా సంవత్సరం క్రితం ప్రజల ఆకాంక్ష మేరకు కూటమి ప్రభుత్వం ఘనవిజయం సాధించి ఇదే రోజున ఎమ్మెల్యే గా శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రమాణం స్వీకారం చేసి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ, కూటమి నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా మహిళా మణులకు కానుకగా గురువారం నుంచి తల్లికి వందనం పథకం అమలుకు శ్రీకారం చుడుతున్నాం అన్నారు. చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరికీ తల్లికి వందనం ఇవ్వనున్నారు. 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం కింద, తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు ప్రభుత్వం జమ చేయనుంది. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్టియర్లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం ఇవ్వనున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన మా కూటమి ప్రభుత్వం, తల్లికి వందనం అమలుతో ముఖ్యమైన మరో హామీ నెరవేర్చింది. విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా అమ్మలకు అభినందనలు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో మన రాష్ట్రం, మన నియోజకవర్గం ముందుకు దూసుకెళ్తుంది అన్నారు. రానున్న నాలుగేళ్లలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నెట్టెం శివరామ్, శ్రీరాం చిన్నబాబు, నూకల కుమార్ రాజా, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కట్ట వెంకట నరసింహారావు, వైవిఎస్ రెడ్డి మరియు పట్టణ కౌన్సిలర్స్ వివిధ హోదాలలో ఉన్న కూటమి పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## యంపిపిఎస్ రత్నపురం పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ పంపిణీ

**చింతూరు, మే 12(తెలుగు రాష్ట్రం విలేకరి):**



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం రత్నపురం గ్రామములో పాఠశాల పునఃప్రారంభం రోజున విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమములో పాఠశాల యాజమాన్య కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ జగన్, పాల్గొని ప్రభుత్వ పథకములను ఉపయోగించుకొని భాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ పాఠశాల చైర్మన్ యం. లక్ష్మయ్య, హెచ్ఎమ్ యం. విల్సన్ మధ్యాహ్న భోజన పథకం వర్కర్ సిఎచ్. లక్ష్మి, పారిశుద్య విభాగం వర్కర్స్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. మద్యాహ్నం భోజనం సన్నబియ్యంతో వండిన ఆహారాన్ని విద్యార్థులకు వడ్డించారు.

## లోకేష్ సారథ్యంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు

**-విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు పంపిణీ చేసిన కూటమి నేతలు**

**ఎటపాక, జూన్ 12(తెలుగు రాష్ట్రం విలేఖరి):** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల



మార్పులు తీసుకొచ్చే విధంగా కూటమి ప్రభుత్వ నిర్ణయం మేరకు 2025-26 విద్యా సంవత్సరానికి పాఠశాలలు తెరచిన మొదటి రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సారి విద్యార్థులకు " డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్లు" పంపిణీలో భాగంగా నెల్లిపాక జిల్లా పరిషత్ హైస్కూల్లో మండల అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు కూటమి ప్రభుత్వ నాయకుల చేతుల మీదుగా విద్యార్థులకు నాణ్యమైన కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ సారథ్యంలో విద్యావ్యవస్థ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని విద్యార్థులకు ఒక్కొక్కరికి 2250 రూపాయల కిట్లు అందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిట్లు కంటే నాణ్యతగా, అదనంగా ఆక్స్ఫర్డ్ డిక్షనరీ, అసైన్మెంట్ బుక్ ను కిట్ లో అందించటం జరుగుతుందని తెలిపారు. అలానే విద్యార్థులకు మధ్యాహ్నం సన్న బియ్యంతో భోజన పథకం ప్రవేశపెడుతున్నామని తెలిపారు. దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఒకేసారి 65 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలో 8500 కోట్లు జమ చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానానికి వెళ్లాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సరియం రాజులు, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, జడ్పిటిసి ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాకా కామేశ్వరి, నెల్లిపాక సర్పంచ్ కోర్సా భద్రమ్మ, మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, సీనియర్ నాయకులు కిలారి వెంకన్న, పాటి చలపతిరావు, ఏలూరు వెంకన్న, తెలుగు యువత జిల్లా నాయకులు నలజాల శ్రీకాంత్, ఎంపీటీసీ పాయందేవి, జనసేన మండల అధ్యక్షులు మారాసు గంగాధర్, ఎస్టీ సెల్ నాయకులు కనితి మధు, గ్రామ పెద్దలు ముప్పాల వెంకన్న, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్లు కోర్సా బాలరాజు, గద్దల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలన ఏడాది టీడీపీ సంబరాలు



**ఎటపాక, జూన్ 12 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ఎటపాక మండలంలోని మేడువాయి చెన్నంపేట గిరిజన గ్రామాల్లో తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. టిడిపి అరకు పార్లమెంటు కార్యదర్శి మువ్వ శ్రీనివాస్ నేతృత్వంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు రూ. 2279 విలువ చేసే విద్యా కిట్లను ఉచితంగా మువ్వ శ్రీనివాస్, సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జడ్పిటిసి గోడేటి రవికుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు తమ్ముళ్లు అనుగోజు మురళి, పసుపులేటి రాంబాబు, మువ్వ రాము, కళ్యాణం రామకృష్ణ, గోసుల వీర్రాజు పెద్దినేని వెంకటేశ్వరరావు, దేగల శ్రీరామ్మూర్తి, దాడి ప్రవీణ్ సోయం సుకోరాం, సజ్జ ధారా బాబు, దేగల నరసింహారావు, ఊకే ముత్తయ్య, సజ్జ శంకర్, పసుపులేటి రాధాకృష్ణ, పసుపులేటి వెంకటేష్, కళ్యాణం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ తలారి రంగయ్య 9వ రోజు కొనసాగిన పాదయాత్ర



**కళ్యాణదుర్గం, జూన్ 12 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం కంబదూరు మండలంలో ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య చేపట్టిన ఆర్డిటి పరిరక్షణ పాదయాత్ర 9వ రోజు కంబదూరు మండలం అండేపల్లి గ్రామం నుంచి ప్రారంభమైంది. అనంతపురం జిల్లాలో లక్షలాది మంది ప్రజలు ఆశయాలు ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్ర ప్రజాక్షేత్రంలో విజయవంతంగా కొనసాగుతున్నది. తలారి రంగయ్య చేపట్టిన 9వ రోజు పాదయాత్ర వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బి తిప్పేస్వామి, వైసీపీ ముఖ్య నాయకుడు మాదినే ఉమా మహేశ్వర నాయుడు, మాజీ మంత్రి శంకర్నారాయణ, మాజీ పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ పాల్గొని తన సంఘీభావాన్ని తెలియజేశారు.

## విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లు పంపిణి




**కళ్యాణదుర్గం, జూన్ 12 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండల కేంద్రం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రభుత్వ స్కూల్ స్టూడెంట్లకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టిడిపి మండల నాయకులు పాల బండ్ల సురేంద్రబాబు, గొంచిగారి శివారెడ్డి, ప్రధాన ఉపాధ్యాయుడు చంద్రమౌళి, మండల విద్యాశాఖ అధికారులు ఓబుళపతి, కృష్ణా నాయక్, స్కూల్ కమిటీ చైర్మన్ అల్లా బకాష్ హాజరై విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్ పంపిణీ చేశారు. టిడిపి మండల నాయకులు సురేంద్ర మాట్లాడుతూ ఏపీలో ప్రభుత్వ స్కూల్ పునః ప్రారంభమయ్యే రోజునే విద్యార్థి కిట్లు అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకోవడానికి కొన్ని సూచనలు చేశారు. లక్ష్యం పెట్టుకోండి క్రమబద్ధంగా చదవండి ప్రతి విద్యార్థి ప్రతి అంశంపై అవగాహన పెంచుకోండి.. ప్రశ్నలు అడగండి.. పరీక్షలకు సిద్ధంగా ఉండండి.. సమయ నిర్వహణ, ఆరోగ్యకరమైన జీవనశైలి అంశాలు ఉండాలన్నారు. యూనిఫాం, బెల్ట్, నోట్ బుక్స్, బ్యాగ్, బూట్లు, డిక్షనరీ ఉంటాయన్నారు. ఒక్కో కిట్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2, 279 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. విద్యార్థుల ప్రతిరోజు పాఠశాలకు హాజరై బాగా చదువుకుని మంచి మార్కులు తెచ్చుకొని గొప్ప స్థాయికి ఎదగాలని, టీచర్లకు, తల్లిదండ్రులకు, ప్రభుత్వ స్కూల్ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రభావతి, గొల్ల రాము, ఏం. అనిల్ కుమార్, ఎం.లోకేష్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవస్థానమునకు నూతన ఇఓ



**జగ్గయ్యపేట, జూన్ 12 (తెలుగురాష్ట్రం విలేకరి):** తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు నూతన సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారిగా నూతక్కి వెంకట సాంబశివరావు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామకృష్ణ ఆచార్యులు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ భరద్వాజ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తల్లికి వందనం కార్యక్రమం



**ఎటపాక, జూన్ 12(తెలుగు రాష్ట్రం విలేఖరి):** గౌరీదేవి పేట గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తల్లికి వందనం కార్యక్రమం, మధ్యాహ్న భోజనం విద్యార్థిని విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మిత్ర కిట్లుతో పాటు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ టైప్ స్కూల్ బ్యాగ్ బెల్టు క్వాలిటీ మెటీరియల్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు, గ్రామ కమిటీ తెలుగుదేశం అధ్యక్షులు అమరవారపు రామారావు, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మడకం నరసింహారావు, బీసీ సెల్ నాయకుడు ముఖ్యర భద్రరావు, మల్యాల లక్ష్మణరావు, ప్రధానోపాధ్యాయులు వసంతాల ప్రదీప్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని తల్లికి వందనం కార్యక్రమం విజయవంతం చేశారు.

## ఫలించిన చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ కృషి

**-యూ కే పెట్టుబడిదారులతో సీఎం చంద్రబాబు భేటీ**



**ఏలూరు, జూన్ 12 (తెలుగురాష్ట్రం విలేకరి):** ఏలూరు జిల్లాలో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో ఆయనతో ఉన్న స్నేహ సంబంధాలతో యూకే నుండి వచ్చిన విదేశీ పెట్టుబడుదారుల బృందంనకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో గురువారం నాడు జరిగిన చర్చలు ఫలించాయి. రాష్ట్రంలో 2000 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో జరిగిన చర్చల్లో పెట్టుబడిదారులు బృందం రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి సుముఖత వ్యక్తం చేసింది. ఈ పెట్టుబడుల ద్వారా పదివేల మందికి ఉపాధి కల్పన దిశగా చర్యలు తీసుకోనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ చొరవను, కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు.

## మిడ్ డే మీల్స్ పరిశీలించిన తాసిల్దార్



**టీ.నర్సాపురం, జూన్ 12(తెలుగు రాష్ట్రం విలేఖరి):** పాఠశాలల ప్రారంభం రోజున టీ. నర్సాపురం జడ్పీ హైస్కూల్ ను టీ. నర్సాపురం తాసిల్దార్ సాయిబాబా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మిడ్ డే మీల్స్ ను పరిశీలించారు.పిల్లలతో పాటు భోజనం చేశారు. గురువారం ఇచ్చే వెజిటబుల్ బిర్యానీ గుడ్డు రుచులు చూశారు. కిచెన్ డైనింగ్ హాల్ పరిశుభ్రంగా ఉన్నాయంటూ వంట సిబ్బందిని పాఠశాల హెచ్ఎం ను మెచ్చుకున్నారు. వంటలు కూడా హోటల్ భోజనాల కంటే బాగున్నాయన్నారు. ఎప్పుడు ఇలాగే ఉండాలని వంట సిబ్బందిని కోరారు. హెచ్ఎం లింగస్వామి మాట్లాడుతూ హై స్కూల్ తో పాటు కాలేజీ విద్యార్థులు కలిసి దాదాపుగా 144 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వంట సిబ్బంది మాట్లాడుతూ తమకు జీతాలు పెంచాలని ఉచిత గ్యాస్ బండలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లింగస్వామి, నారాయణ, కుటుంబరావు, చైతన్య మూర్తి, మండల కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ హరిబాబు, వీఆర్వో ఫన్నీ, వంట సిబ్బంది మంగమ్మ, సత్యవతి, గోవర్ధన, భారతి తదితరులు పాల్గొన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
జూన్ 13, శుక్రవారం 2025


# 90 బంతుల్లో 190 పరుగులు..

## ఇంగండ్‌తో సిరీస్‌కు ముందు శివాలెత్తిన టీమిండియా బ్యాటర్



14 ఏళ్ల ఎడమచేతి వాటం బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి చెలరేగాడు. ఇంగ్లాండ్‌కు బయలుదేరే ముందు NCAలో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. క్రీజులో ఉన్న ఆద్యంతం 200 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన వైభవ్ కేవలం 90 బంతుల్లో 190 పరుగులు చేశాడు. వైభవ్ ఎన్ని సిక్సర్లు బాదాడో ఖచ్చితంగా తెలియదు కానీ క్రీజులో ఉన్నంత సేపు ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ జట్టులో భాగమైన వైభవ్ సూర్యవంశీ కేవలం 7 మ్యాచ్‌లు ఆడి 206 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 250కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసిన వైభవ్ సూర్యవంశీ, క్రిస్ గేల్ తర్వాత ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన రెండవ బ్యాటర్ గా రికార్డు సృష్టించాడు.

ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న వైభవ్ ఇంగ్లాండ్‌లో పర్యటించే అండర్-19 జట్టులో చోటు సంపాదించుకున్నాడు. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్‌కు బయలుదేరే ముందు, బెంగళూరులో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో వైభవ్ మరోసారి అభిమానులను అలరించాడు. ఇంగ్లాండ్ పర్యటనలో, భారత అండర్-19 జట్టు ఇంగ్లాండ్ అండర్-19 జట్టుతో 50 ఓవర్ల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతుంది, ఆ తర్వాత 5 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడుతుంది. దీని తర్వాత, 2 మల్టీ-డే మ్యాచ్‌లు కూడా ఆడతారు.

# ఐసీసీ ఫైనల్స్‌లో అత్యంత చెత్త రికార్డ్.. బుమ్రా సరసన స్పెషల్ ప్లేస్

**ఉస్మాన్ ఖవాజా తన కెరీర్‌లో ఎన్నో అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ, ఈ %ఔెజ% ఫైనల్ డకౌట్ మాత్రం అతని రికార్డులలో ఒక చెత్త అధ్యాయంగా మిగిలిపోనుంది. ఈ పేలవ ప్రదర్శన అతనిపై ఎంత ప్రభావం చూపుతుందో, రాబోయే ఇన్నింగ్స్‌లలో అతను ఎలా పుంజుకుంటాడో వేచి చూడాలి.**




క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక ఫైనల్‌లో, ఖవాజా 20 బంతులు ఎదుర్కొని ఒక్క పరుగు కూడా చేయకుండానే డకౌట్‌గా వెనుతిరగడం అతని కెరీర్‌లోనే ఒక దురదృష్టకర ఘట్టంగా నిలిచింది.

లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఈ కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా బౌలింగ్ ఎంచుకున్నాడు. వాతావరణ పరిస్థితులు, పిచ్ స్వభావం పేసర్లకు అనుకూలంగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దక్షిణాఫ్రికా పేసర్లు కగిసో రబాడా, మార్కో జాన్సెన్ ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌లను ఉక్కిరిబిక్కిరి చేశారు.

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ ప్రారంభించిన ఉస్మాన్ ఖవాజాకు కగిసో రబాడా బౌలింగ్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. 7వ ఓవర్‌లోని మూడో బంతిని ఎదుర్కొన్న ఖవాజా, రబాడా స్వింగ్ బంతిని సరిగ్గా అంచనా వేయలేకపోయాడు. బంతి బ్యాట్ అంచుకు తాకి స్లిప్‌లో ఉన్న డేవిడ్ బెడింగ్హామ్‌కు సులువుగా క్యాచ్‌గా మారింది. 20 బంతులు ఎదుర్కొని డకౌట్‌గా వెనుదిరగడంతో, డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఒక ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ఆడిన అత్యధిక బంతుల్లో డకౌటైన వారిలో ఖవాజా ఉమ్మడిగా మూడో స్థానంలో నిలిచాడు. ఇది నిజంగా అతనికి, జట్టుకు ఒక ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే అంశంగా మారింది.

గతంలో, 2023 %ఔెజ% ఫైనల్‌లో కూడా ఖవాజా డకౌట్ అయిన విషయం తెలిసిందే. దీంతో అతను ఐసీసీ టోర్నమెంట్ ఫైనల్‌లలో అత్యధిక సార్లు డకౌటైన ఆటగాళ్ల జాబితాలో జస్ప్రీత్ బుమ్రా, తిలకరత్నే దిల్షాన్, బ్రెండన్ మెకల్లమ్ వంటి ఆటగాళ్ల సరసన నిలిచాడు. వీరంతా ఐసీసీ ఈవెంట్ ఫైనల్స్‌లో రెండు సార్లు డకౌట్ అయ్యారు.

ఖవాజా పేలవమైన ప్రదర్శన ఆస్ట్రేలియాకు తొలి ఇన్నింగ్స్‌లో పెద్ద దెబ్బ తగిలింది. ముఖ్యంగా లార్డ్స్ లాంటి చారిత్రాత్మక మైదానంలో, డబ్ల్యూటీసీ ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లో ఒక ఓపెనర్ డకౌట్ అవ్వడం జట్టుపై తీవ్ర ప్రభావం చూపింది. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌లు దక్షిణాఫ్రికా పేసర్ల దాడికి తడబడటంతో తొలి సెషన్‌లోనే కీలక వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఉస్మాన్ ఖవాజా తన కెరీర్‌లో ఎన్నో అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ, ఈ %ఔెజ% ఫైనల్ డకౌట్ మాత్రం అతని రికార్డులలో ఒక చెత్త అధ్యాయంగా మిగిలిపోనుంది. ఈ పేలవ ప్రదర్శన అతనిపై ఎంత ప్రభావం చూపుతుందో, రాబోయే ఇన్నింగ్స్‌లలో అతను ఎలా పుంజుకుంటాడో వేచి చూడాలి.

# నీ టైం ముగిసిందంటూ యూవీ తండ్రికి షాకిచ్చిన వినోద్ కాంబ్లి.. ఎందుకో తెలుసా?

**క్రికెట్ ఆటగాళ్లు తమ కెరీర్ ముగిసిన తర్వాత కూడా తమ ఆరోగ్యాన్ని, వ్యక్తిగత జీవితాన్ని ఎలా నిర్వహించుకోవాలి అనే అంశం మాజీ క్రికెటర్లు యోగ్‌రాజ్ సింగ్ , వినోద్ కాంబ్లీల మధ్య జరిగిన చక్కగా వివరిస్తుంది.**





క్రికెట్ ప్రపంచంలో ఒకప్పుడు వెలుగొందిన తారల మధ్య జరిగే సంభాషణలు, సలహాలు, ప్రతిస్పందనలు ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటాయి. అలాంటి ఒక ఆసక్తికరమైన సంభాషణకు సంబంధించిన వివరాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. మాజీ క్రికెటర్లు యోగ్‌రాజ్ సింగ్, వినోద్ కాంబ్లీ ల మధ్య జరిగిన ఓ సంఘటన ఇటీవలే వెలుగులోకి వచ్చింది. యోగ్‌రాజ్ సింగ్, భారత క్రికెట్ జట్టు మాజీ ఆటగాడు, యువరాజ్ సింగ్ తండ్రిగా సుపరిచితులు, వినోద్ కాంబ్లీకి కొన్ని విలువైన సలహాలు ఇచ్చారు. అయితే కాంబ్లీ ప్రతిస్పందన మాత్రం అనేక చర్చలకు దారితీసింది.

### యోగురాజ్ సింగ్ సలహా..

యోగ్‌రాజ్ సింగ్, తన కఠినమైన క్రమశిక్షణకు, ఆటగాళ్లకు ఇచ్చే సూటి సలహాలకు ప్రసిద్ధి. క్రికెట్ నుంచి వైదొలిగిన తర్వాత, కాంబ్లీ తన కెరీర్‌లో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న సమయంలో, యోగ్‌రాజ్ సింగ్ అతనికి వ్యక్తిగతంగా సలహా ఇచ్చారు. "తాగుడు, ధూమపానం మానేయ్" అని యోగ్‌రాజ్ సింగ్ కాంబ్లీకి హితవు పలికినట్లు వార్తలు వచ్చాయి. క్రికెటర్లు తమ ఫిట్‌నెస్‌ను, ఆరోగ్యకరమైన జీవనశైలిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను యోగ్‌రాజ్ సింగ్ ఎప్పుడూ నొక్కి చెబుతుంటారు. ఈ సలహా దానిలో భాగంగానే ఇచ్చి ఉంటారు.

### వినోద్ కాంబ్లీ ప్రతిస్పందన: "ఆప్కా టైమ్ గయా!"..

అయితే, యోగ్‌రాజ్ సింగ్ సలహాకు వినోద్ కాంబ్లీ ఇచ్చిన ప్రతిస్పందన చాలా మందిని ఆశ్చర్యపరిచింది. "ఆప్కా టైమ్ గయా" (మీ సమయం ముగిసిపోయింది) అని కాంబ్లీ బదులిచ్చినట్లు తెలిసింది. కొందరు ఇది అగౌరవంగా భావించగా, మరికొందరు కాంబ్లీ తన సొంత జీవిత నిర్ణయాలను తానే తీసుకుంటానని, ఇతరుల జోక్యం అవసరం లేదని చెప్పడానికి ప్రయత్నించి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు.

### చర్చనీయాంశమైన సంభాషణ..

ఈ సంభాషణ అప్పట్లో క్రీడా వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. కాంబ్లీ తన అద్భుతమైన ప్రతిభకు పేరుగాంచినప్పటికీ, తన కెరీర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోలేకపోయారనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. యోగ్‌రాజ్ సింగ్ లాంటి సీనియర్ ఆటగాడు ఇచ్చిన సలహాకు కాంబ్లీ అలాంటి సమాధానం ఇవ్వడం, అతని వ్యక్తిత్వంపై, అతని అప్పటి మానసిక స్థితిపై అనేక ప్రశ్నలను రేకెత్తించింది.

క్రికెట్ ఆటగాళ్లు తమ కెరీర్ ముగిసిన తర్వాత కూడా తమ ఆరోగ్యాన్ని, వ్యక్తిగత జీవితాన్ని ఎలా నిర్వహించుకోవాలి అనే అంశంపై ఈ సంభాషణ ఒక చిన్నపాటి చర్చను రేకెత్తించింది. ఏది ఏమైనా, యోగ్‌రాజ్ సింగ్, వినోద్ కాంబ్లీ మధ్య జరిగిన ఈ సంభాషణ క్రికెట్ చరిత్రలో ఒక ఆసక్తికరమైన సంఘటనగా నిలిచిపోయింది.

# బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌కు ముహూర్తం ఫిక్స్..

## ఆరోజే తేలనున్న ఆర్సీబీ భవితవ్యం




భారత క్రికెట్ నియంత్రణ మండలిఅపెక్స్ కౌన్సిల్ సమావేశానికి ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈ సమావేశంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర జట్టు విజయోత్సవ వేడుకల గురించి కూడా చర్చించనున్నారు. IPL సీజన్-18లో ఛాంపియన్లుగా నిలిచిన RCB, మరుసటి రోజు బెంగళూరులో తమ విజయోత్సవ వేడుకలను జరుపుకొంది. అయితే ఈ విజయోత్సవ వేడుకలో తొక్కిసలాట కారణంగా 11 మంది మరణించారు. ఈ సంఘటనను తాము తీవ్రంగా పరిగణిస్తానని BCCI కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా ఇటీవలే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనను చూసి మౌనంగా ప్రేక్షకులుగా ఉండలేమని ఆయన ఇప్పటికే స్పష్టం చేశారు. ఇప్పుడు బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కూడా ఇదే అంశంపై చర్చించనున్నట్లు తెలిసింది. ప్రస్తుతమున్న సమాచారం ప్రకారం, ఐపీఎల్ విజయోత్సవ వేడుకలపై చర్చించడంతో పాటు తొక్కిసలాట వంటి సంఘటనలను నివారించడానికి కొత్త మార్గదర్శకాలను అమలు చేయాలనుకుంటోంది బీసీసీఐ. అలాగే ఆర్సీబీ ఫ్రాంచైజీపై చర్యలు తీసుకోవాలా? వద్?దా అనేది కూడా ఇదే సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. శనివారం (జూన్ 14) శనివారం జరగనున్న సమావేశం తర్వాత ఐపీఎల్‌లో కొన్ని కొత్త నియమాలు అమల్లోకి వచ్చే అవకాశాలున్నాయి.

కాగా ఇదే సమావేశంలో ఆటగాళ్ల వయస్సు ధ్రువీకరణ నియమాలపై కూడా చర్చ జరగనుంది. ముఖ్యంగా అండర్-16 (బాలురు), అండర్-15 (బాలికలు) విభాగాలలో జరుగుతోన్న అక్రమాలకు అడ్డుకట్ట వేసే విధంగా బీసీసీఐ సరికొత్త నిర్ణయం తీసుకోనుంది. ఈ ఏడాది ఏప్రిల్ లో, కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ఆగమ్ రావు తెలంగాణ జిల్లాల్లో క్రికెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించిన నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఫిర్యాదు దాఖలు చేశారు. ఈ ఫిర్యాదుపై చర్య తీసుకుంటూ, బిసిసిఐ అంబుడ్స్‌మన్ జస్టిస్ అరుణ్ మిశ్రా అపెక్స్ కౌన్సిల్‌ను తగిన చర్య తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయం కూడా చర్చకు రానుంది. వీటితో పాటు ఆటగాళ్లు, జట్టు సిబ్బంది ప్రవర్తనా నియమావళి, %దీజజ×% ఉద్యోగులకు టోర్నమెంట్ అలవెన్స్ పాలసీ, 2025-26 దేశీయ సీజన్‌కు సంబంధించిన కొత్త నియమాలు, అంపైర్లు, మ్యాచ్ రిఫరీ కోచ్‌లకు సంబంధించిన అంశాలపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నట్లు BCCI వర్గాలు తెలిపాయి.

● ఇంగ్లండ్‌తో మొదటి టెస్ట్..

# టీమిండియా ప్లేయింగ్-XI ఇదే.. కింగ్ కోహ్లీ ప్లేస్‌లో ఎవరంటే?



**క్రికెట్ దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకుండానే ఇంగ్లండ్ తో టెస్ట్ సిరీస్ కు సిద్ధమవుతోంది టీమిండియా. జూన్ 20 నుంచి ఇంగ్లండ్- భారత జట్ల మధ్య టెస్ట్ సమరం ప్రారంభం కానుంది. ఈ సిరీస్ కోసం జట్టును ప్రకటించినప్పటి నుండి, లీడ్స్‌లో జరిగే తొలి టెస్ట్‌లో భారత్ ఎలా ఆడుతుందనే దానిపై చాలా ఊహాగానాలు ఉన్నాయి. ఇటీవల, కొంతమంది భారతీయ స్టార్లు ఇంగ్లాండ్ లయన్స్‌తో రెండు అనధికారిక టెస్ట్‌లు ఆడారు. నార్తాంప్టన్‌లో జరిగిన రెండవ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో కెఎల్ రాహుల్ సెంచరీ సాధించాడు. ఆ తరువాత రెండవ ఇన్నింగ్స్‌లో 50కి పైగా పరుగులు చేశాడు. దీంతో ఓపెనర్‌గా అతనే బరిలోకి దిగవచ్చునని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్‌తో మొదటి టెస్టుకు భారత ప్లేయింగ్ ఎలెవన్‌ను టీమిండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప అంచనా వేశాడు.**

### ఓపెనర్ గా రాహులే రావాలి.

యశస్వి జైస్వాల్ తో పాటు కెఎల్ రాహుల్ ను కూడా ఓపెనర్లుగా పంపాలని రాబిన్ ఉతప్ప ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ను కోరారు. గౌతమ్ గంభీర్ సన్నిహితులలో ఒకరైన ఉతప్ప స్టార్ స్పోర్ట్స్ తో మాట్లాడుతూ ' నేను ప్రారంభంలోనే అత్యుత్తమంగా ఆడాలనుకుంటున్నాను. కెఎల్ రాహుల్ అక్కడ ఓపెనర్ గా ఆడాలని కోరుకుంటున్నాను. ఆస్ట్రేలియాలో అతను బ్యాటింగ్ చేసిన విధానం, ఇటీవల ఇంగ్లాండ్ లో ఆడిన తీరు విధానాన్ని పరిశీలిస్తే, టీమిండియా అతన్ని ఓపెనర్ గా ఆడించాలి. ఇక 3వ స్థానంలో సాయి సుదర్శన్ లాంటి ఆటగాడిని చూడాలనుకుంటున్నాను. ఎందుకంటే అతను సాంకేతికంగా చాలా మంచి బ్యాటర్. ఆ ప్లేస్ లో ఎలా ఆడాలో అతనికి బాగా తెలుసు. శుభ్‌మాన్ గిల్ ఖచ్చితంగా 4వ స్థానంలో ఉంటాడు. కరుణ్ నాయర్ 5వ స్థానంలో వస్తే బాగుంటుంది. ఎందుకంటే ఈ స్థానంలో ఆడటానికి కొంత అనుభవం అవసరం' అని ఊతప్ప చెప్పుకొచ్చాడు.



# నటి కల్పిక గణేశ్‌పై కేసు..

సినీ నటి కల్పికా గణేష్ తన పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఓ వివాదంలో చిక్కుకున్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న ప్రిజం పబ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. కేక్ విషయంలో మొదలైన చిన్నపాటి వాగ్వాదం తీవ్రస్థాయికి చేరి, చివరికి పోలీసు కేసు వరకు దారితీసింది. పూర్తి వివరాల్లోకి వెళితే%ౌ% నటి కల్పిక గత నెల 29న ప్రిజం పబ్‌కు వెళ్లారు. రూ. 2200 బిల్ చేసి, కాంప్లిమెంటరీగా కేక్ ఇవ్వమని కోరారట. అలా ఇవ్వడం కుదరదని మేనేజర్ చెప్పారు. ఈ విషయంలో కల్పిక గణేశ్‌కు, పబ్ సిబ్బందికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఆ సమయంలో నటి కల్పిక తమ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించినట్లు పబ్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్లేట్స్ విసిరేయడం, సిబ్బందిని బాడీ షేమింగ్ చేయడం, బూతులు తిట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు కల్పికపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా నటి అవికా గోర్ నిశ్చితార్థం



చిన్నారి పెళ్లి కూతురు సీరియల్‌తో ఎంతో మంది అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించిన బాల నటిగా అవికా గోర్ గుర్తింపు పొందింది. ఆ తరువాత తెలుగులో 'ఉయ్యాల జంపాల', 'సినిమా చూపిస్త మామ' వంటి సినిమాలతో ప్రేక్షకులను అలరించిన ఆమె, తాజాగా తన వ్యక్తిగత జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించనుంది. బాలీవుడ్‌లో అడుగుపెట్టి, సినిమాల్లో తనదైన ముద్ర వేసుకున్న ఈ అందాల తార, బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్‌బై చెబుతూ తన ప్రియుడితో నిశ్చితార్థం జరుపుకుంది.తాజాగా అవికా గోర్ నిశ్చితార్థం గ్రాండ్ గా జరిగింది. ఈ సందర్భంగా తన ప్రియుడు మిలింద్ చంద్వానీతో కలిసి ఉంగరాలు మార్చుకుంది.అనంతరం ఇందుకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. 'అతను నోరు తెరిచి అడగ్గానే ఆనందంతో ఏడ్చేశాను.సాకారమైనట్లుజి ఈ క్షణం కోసమే ఎదురుచూస్తున్నట్లుగా అవును అంటూ గట్టిగా అరిచాను. పూర్తిగా సినిమాల్లో మునిగిపోయిన నాకు ఇప్పుడు మైండ్‌లో మంచి బీజీఎమ్ వినిపిస్తోంది. స్లో మోషన్‌లో మా కల సాకారమైనట్లు కనిపిస్తోంది. అతనేమో ప్రశాంతగా ఉన్నాడు, తెలివిగా కనిపిస్తున్నాడు. అయినా మేమిద్దరం మేడ్ ఫర్ ఈచ్ అదర్. జంటగా బాగా ఫిట్టయ్యాం.ఎప్పుడైతే అతడు నన్ను పెళ్లి చేసుకుంటావా? అని అడిగాడో అప్పుడు నాలో ఉన్న హీరోయిన్ నన్ను పూర్తిగా ఆవహించింది. గాల్లో తేలిపోయా, కళ్లనిండా నీళ్లు, మెదడు ఆలోచించడమే మానేసినట్లు, ఇలా రకరకాలుగా అనిపించింది. నిజమైన ప్రేమంటే ఇదే నేమో, ప్రేమలో అన్నీ పర్ఫెక్ట్‌గా ఉండకపోవచ్చు. కానీ అందులో ఉన్న మ్యాజిక్కే వేరు' అని తెలిపింది.

## ఫొటో క్లిక్

# రీతూ వర్మ





# ఆ ఫ్రాంచైజ్‌కు అతను కరెక్ట్ ఛాయిసేనా?



ఛావా సినిమాతో విక్కీ కౌశల్ ఎంత పెద్ద సక్సెస్ అందుకున్నాడో తెలిసిందే. ఛావా సక్సెస్ తర్వాత యష్ రాజ్ ఫిల్మ్స్ త్వరలో విక్కీ కౌశల్ ను తమ స్పై యూనివర్స్ లోకి తీసుకురావాలని ప్రయత్నస్తున్నట్టు తెలుస్తోంది.ఆ ఫ్రాంచైజ్‌కు అతను కరెక్ట్ ఛాయిసేనా?ఛావా సినిమాతో విక్కీ కౌశల్ ఎంత పెద్ద సక్సెస్ అందుకున్నాడో తెలిసిందే. ఛావా సక్సెస్ తర్వాత యష్ రాజ్ ఫిల్మ్స్ త్వరలో విక్కీ కౌశల్ ను తమ స్పై యూనివర్స్ లోకి తీసుకురావాలని ప్రయత్నస్తున్నట్టు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ ఫ్రాంచైజ్ లో రానున్న థ్రిల్లర్ లో భాగమవడానికి విక్కీ కౌశల్ చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తోంది.ఇదే నిజమైతే విక్కీ కౌశల్ స్పై యూనివర్స్ లో ఐదో యాక్టర్ అవుతాడు. టైగర్ గా సల్మాన్ ఖాన్, పఠాన్ గా షారుఖ్, కబీర్ గా హృతిక్ రోషన్, ఆల్ఫాగా అలియా భట్ తర్వాతి స్థానంలో ఇప్పుడు విక్కీ కౌశల్ చేరతాడు. ఇన్‌సైడ్ టాక్ ప్రకారం విక్కీ కౌశల్ ఈ ఫ్రాంచైజ్ లో చేరడానికి ఎగ్జైటింగ్ గా ఉన్నాడని తెలుస్తోంది. ఇప్పటికే యాక్షన్ సినిమాల్లో తనను తాను ప్రూవ్ చేసుకున్న కౌశల్ అయితే ఈ స్పై యూనివర్స్ సినిమాకు సరిగ్గా సరిపోతాడని యష్ రాజ్ ఫిల్మ్స్ భావిస్తోంది.ఈ స్పై యూనివర్స్ లోకి విక్కీ కౌశల్ ను తీసుకోవడమనేది ఇంట్రెస్టింగ్ గా ఉన్నప్పటికీ ఫ్యాన్స్ ఇప్పటికే ఆ ఫ్రాంచైజ్ మంచి సంతృప్తిని సాధించిందని భావిస్తున్నారు. మెయిన్ లీడ్ గా నటించే వారు సిరీస్ కు ఫ్రెష్ ఫీల్ తీసుకురాలేకపోతే విక్కీ కూడా దాన్ని పునరుద్ధరించలేడని అంటుంటే, మరికొందరు మాత్రం రణ్‌బీర్ కపూర్ కంటే విక్కీ కౌశలే మంచి ఛాయిస్ అంటున్నారు.ఇంకొందరు మాత్రం స్పైవర్స్ సినిమాలన్నీ ఒకేలా అనిపిస్తున్నాయని, హీరో లేదా విలన్ పాత్రలు మాత్రమే మారుతున్నాయని అంటున్నారు. కేవలం కొత్త నటుడు స్పైవర్స్ ఫ్రాంచైజ్ ను కాపాడలేడని, మంచి రైటర్ అయితేనే ఫ్రాంచైజ్ నిలబడుతుందని కామెంట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఛావా సినిమా కూడా విక్కీ కౌశల్ యాక్టింగ్ వల్ల ఆడలేదని, అది కేవలం మతపరమైన సెంటిమెంట్, సినిమాలోని కంటెంట్ వల్లే ఆడిందని క్రిటిక్స్ కూడా చెప్తున్నారు. ఈ నేపథ్యంలో యష్ రాజ్ ఫిల్మ్స్ ఈ ఫ్రాంచైజ్ కు కొత్త నటులను తీసుకునే దానికి బదులు మంచి కథపై వర్క్ చేస్తే బావుంటుంది.

# నిఖిల్ సినిమా సెట్‌లో ప్రమాదం.. పలువురికి గాయాలు



టాలీవుడ్ యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న తాజా చిత్రం 'ది ఇండియన్ హౌస్' షుటింగ్‌లో నిన్న అపశ్రుతి చోటుచేసుకుంది. ఈ సినిమాకోసం ఒక కీలక సన్నివేశం కోసం చిత్ర యూనిట్ సముద్రపు నేపథ్యాన్ని సృష్టించేందుకు ప్రత్యేకంగా ఒక వాటర్ ట్యాంక్‌ను నిర్మించింది. నిన్న ఈ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్న సమయంలో అకస్మాత్తుగా ఆ వాటర్ ట్యాంక్ కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒక అసిస్టెంట్ కెమెరామెన్‌కు తీవ్ర గాయాలయ్యాయని, మరికొంతమంది సిబ్బంది కూడా గాయపడ్డారని సమాచారం. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై చిత్ర నిర్మాణ సంస్థ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339